MITS MADANAPALLE | MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
DEEMED TO BE UNIVERSITY
(Declared under section 3 of UGC Act, 1956 by Govt. of India - MoE)

# National Service Scheme (NSS) Cell

**Report on Teachers' Day Celebrations** organized by

**NSS Cell, MITS (Deemed to be University)**

**Date: 5th September 2025**

Teachers' Day was celebrated with great enthusiasm by the NSS Cell of MITS (Deemed to be University) on 5th September 2025, to honour the invaluable contribution of teachers in shaping the lives of students and building the future of the nation. The event was organized in the university Lakshmi block with the active participation of NSS volunteers, faculty members, and students.




The program began with the traditional offering flower garland by the dignitaries Dr. D Pradeep Kumar, Registrar(i/c), Dr. P Ramanathan, Principal followed by floral tributes to Dr. Sarvepalli Radhakrishnan, the former President of India and a distinguished teacher, whose birth anniversary is observed as Teachers' Day.

The NSS Coordinator Mr. Pujari Rajesh welcomed the gathering and highlighted the role of teachers as nation-builders, emphasizing their dedication and selfless service in imparting knowledge and values. Several students and NSS volunteers expressed their gratitude through speeches, showcasing the significance of teachers in guiding them towards academic excellence and personal growth.

The program concluded with an inspiring address by the Registrar(i/c), Principal, who appreciated the NSS Cell for organizing the event and encouraged students to imbibe the values taught by their teachers.

Overall, the celebration created an atmosphere of respect, gratitude, and joy, leaving a lasting impression on both teachers and students.

**Photos**









## మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఘనంగా టీచర్స్ డే.





మదనపల్లి ,05సెప్టెంబర్ 2025(నిఘా సూర్య)

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్)డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు టీచర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్ అతిథులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని, మనకు జన్మనిచ్చి, లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే, మనకు నడక నేర్పే నాన్న రెండో గురువే అన్నారు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని తెలియజేశారు. అందుకే పెద్దలు మాతృదేవో భవ,పితృదేవో భవ,ఆచార్య దేవోభవ అన్నారు. గురువు లేనిదే విద్య లేదని, విద్య లేనిదే జ్ఞానం లేదని, జ్ఞానం లేకపోతే ఈ లోకం మనుగడే ఉండదన్నారు. అందుకే గురువే ఈ ప్రపంచానికి అధిపతని, గురువే మనకు ప్రత్యక్ష దైవం అన్నారు. ప్రతి విద్యార్థి భవిషత్తులో ఎంత సాధించిన, మొదటి మూలం అయిన గురువులని సత్కరించు

## మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కురబలకోట, సెప్టెంబర్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరువుకున్నారు. తొలుత భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్, అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అమ్మా నాన్నల తర్వాత స్థానం గురువులకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి జన్మనిచ్చి లోకానికి పరిచయం చేసే మొదటి గురువు అమ్మ అని పేర్కొన్నారు. అలాగే నడక నేర్పేది రెండవ గురువు నాన్న అని అన్నారు. ఆ తరువాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యాబుద్ధులు అందించే ఉపాధ్యాయులు మూడో గురువు అని స్పష్టం చేశారు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అని చెప్పడం జరిగిందన్నారు. అందుకే గురువే ఈ ప్రపంచానికి అధిపతి అని, గురువే మనకు ప్రత్యక్ష దైవం అని అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఎంత సాధించిన మొదటి మూలం అయిన గురువులను సత్కరించుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, జ్ఞానం, విలువలు, జీవిత నైపుణ్యాలను అందించే మార్గదర్శకులుగా, మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో యెన్.సి.సి కో ఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సూర్య**

06 Sep 2025 - Page 7

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటితరం అధ్యాపకులకు స్ఫూర్తి

– మిట్స్ యూనివర్సిటీలో వైభవంగా టీచర్స్ డే

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు టీచర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్ అతిథులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని,మనకు జన్మనిచ్చి,లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే,మనకు నడక నేర్పే నాన్న రెండో గురువు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి,విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువని అన్నారు.అందుకే పెద్దలు మాతృదేవో భవ..పితృదేవో భవ..ఆచార్య దేవోభవ అన్నారన్నారు.గురువు లేనిదే విద్య లేద అని,విద్య లేనిదే జ్ఞానం లేదని,జ్ఞానం లేకపోతే ఈ లోకం మనుగడే ఉండదు అన్నారు.అందుకే గురువే ఈ ప్రపంచానికి అధిపతని,గురువే మనకు ప్రత్యక్ష దైవమన్నారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఎంత సాధించిన, మొదటి మూలం అయిన గురువులని సత్కరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.



అనంతరంకళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలుచెప్పడమేకాకుండాజ్ఞానం,విలువలు జీవిత నైపుణ్యాలను అందించే మార్గదర్శకులుగా మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి కో-ఆర్డినేటర్‌రాజేష్,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

**Prepared by**

**P Rajesh, NSS Programme Coordinator,**

**NSS Cell, MITS Deemed to be University**